హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు

మర్కుక్, జనవరి 16(ప్రభన్యూస్): మర్కుక్ మండలకేంద్రంలోని సంకట విమోచన హనుమాన్ దేవాలయం లో మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు,పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ కనుమ పండగ సందర్భంగా సంకట హర హనుమాన్ దేవాలయంలో అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించామని సంకట విమోచన హనుమాన్ భక్తుల కోరికలు నెర వేర్చే కొంగు బంగారంగా వెలుగొందు తుందన్నారు.

ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య నాయకులు తొడుపునూరి రమేష్, గంగిషెట్టి శేఖర్,కుమార్, సుధా కర్ తదితరులు పాల్గొన్నారు.

సంకట విమోచన హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఫైనాన్స్‌ల పేరుతో మోసం... భార్యాభర్తలు అరెస్ట్

కాయంపోల్, జనవరి 16(ప్రభన్యూస్): ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, లైసెన్స్ లేని ఫైనాన్సులు ఏర్పాటు చేసి దాని ద్వారా చిట్టీలు మరియు రుణాలు ఇప్పిస్తామని చెబుతూ రెండు స్కీములను ప్రవేశపెట్టారు. అందులో భాగంగా వారి వద్ద ఎవరైనా కొంత అమౌంట్ కడితే 45 రోజుల తర్వాత అందుకు వాళ్లుకట్టిన దానికి పది రెట్లు అమౌంట్ ఇస్తామని, డైరెక్ట్ గా వారి బ్యాంకు అకౌంట్లో వేస్తామన్నారు. చెక్కులు ఇచ్చి, ఎవరికైనా రుణాలు కావాలంటే వారికి కావలసిన రుణాల డబ్బులకి 10 శాతం డబ్బు లేని బాధితుల వద్ద తీసుకొని ఆరు నెలల తర్వాత వారికి రుణాల అమౌంట్ ని ఇస్తామన్నారు.మోసపూరితంగా బాధితుల చేత డబ్బులు ఇవ్వకుండానే మొత్తం డబ్బులు ఇచ్చి న ట్లుగా బాండ్ పేపర్ పైన రాసుకొని వారు. తీసుకున్న డబ్బులు కట్టలేని పక్షంలో ఇల్లు కానీ స్థలాలు కానీ ఆకంపె నీ పేరుమీద ఉండేటట్లు రాయించుకొని మోసం చేస్తున్నారు. బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎల్కుల్ గ్రామానికి చెందిన పిట్ల కృష్ణ ఇంటేనుక నరసవ్వ, పిట్ల చిన్న వెంకటయ్య, మర్కుంటి రాజు, దోనెపల్లి లింగం దగ్గర మొత్తంగా రూ. రెండు లక్షల 60 వేలు తీసుకొని అందుకు పదిరెట్లు 45 రోజుల తర్వాత డబ్బులు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా వారిని మోసం చేశారు.

వారు మంగళవారం బేగంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న ఎస్సై అరుణ్ దర్యాప్తు ప్రారంభించారు. నిందితులిద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుండి ఫైనాన్స్ కు సంబంధించిన రికార్డులను, బాండ్లను, స్టాంపులను స్వాధీనం చేసుకుని ఇరువురిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించడం జరిగినట్లు ఎస్సై అరుణ్ తెలిపారు.

స్వేరో చిన్ని కృష్ణకు ఘన సన్మానం

గజ్వేల్, జనవరి 16 (ప్రభన్యూస్): మర్కుక్ మండలం చేబర్తి గ్రామ యువ నాయకుడు చిన్ని కృష్ణ గజ్వేల్ డి విజన్ స్వేరోస్ అధ్యక్షులుగా విధులు నిర్వహిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న అతడు సిద్దిపేట జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా గజ్వేల్ లో మున్సిపల్ వైర్మన్ రాజమౌళి, కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్ని క్రిష్ణకు శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్ని కృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మర్కుక్, జనవరి 16(ప్రభన్యూస్): మండల కేంద్రానికి చెందిన ములక లపల్లి శేఖర్ (40) గత ఐదు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు విషయం తెలుసుకున్న మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ భాస్కర్ వేరువేరుగా వచ్చి మృతుని కుటుంబాన్ని పరామర్శించి చెరో 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. పరమర్శించిన వారిలో మొర్సుల క్ష్మారెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చంద్రశేఖర్ రెడ్డి

జాతీయస్థాయి క్రికెట్ పోటీల్లో గజ్వేల్ క్రీడాకారుడు

గజ్వేల్, జనవరి 16 (ప్రభన్యూస్): జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో గజ్వేల్ క్రీడాకారుడు ఎంపికయ్యాడు. 67వ జాతీయస్థాయి పాఠశాలల క్రికెట్ పోటీలకు బాకీ హిశాంత్ ప్రేమ్ చరణ్ ఎంపికైనట్లు సిద్దిపేట జిల్లా కార్యదర్శి అండర్ 17 కోచ్ రామేశ్వర్ రెడ్డి తెలిపారు. గజ్వేల్ కి చెందిన బాకీ ఈ శాంత్ ప్రేమ్ చరణ్ గత డిసెంబర్ లో గద్వాల్ లో జరిగిన టోర్నీలో ఐదు మ్యాచ్ లో పది వికెట్లు తీశాడు. రెండు అర్ధ సెంచరీలు చేశాడు. అందుకుగాను రాష్ట్ర స్థాయిలో ఈనెల 16 నుండి 29 వరకు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో జరుగుతున్న అండర్ 17 టోర్నీలో పాల్గొంటున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా గజ్వేల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిచంద్ర ప్రసాద్ అభినందించాడు. అలాగే ఇతర క్రీడా అధ్యక్షులు తో పాటు గజ్వేల్ ప్రజలు అభినందించారు.

బాకీ హిషాంత్ ప్రేమ్ చరణ్

పంచాయతీ కార్యదర్శికి సీఎం చిత్రపటం అందజేత

పంచాయతీ కార్యదర్శికి సీఎం చిత్రపటం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మర్కుక్,జనవరి 16(ప్రభన్యూస్): మర్కుక్ మండలం కాశిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని గ్రామపంచాయతీలో పెట్టడానికి పంచాయతీ కార్యదర్శి శృతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగం వెంకటేష్, నాయకులు శ్రీకాంత్,రమేష్, వైకుంఠం, ఆంజనేయులు, కనకయ్య, హైమద్, బాల్‌రాజు,మహేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

ఇంటింటా కాషాయ జండాల పంపిణీ

కుకునూరుపల్లిలో ఇంటింటా కాషాయ జెండాలు అందజేస్తున్న వాసవి క్లబ్బు ప్రతినిధులు

కొండపాక, జనవరి 16(ప్రభన్యూస్): అయోధ్య రామ మందిరంలో ఈ నెల 22న బాల రాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఊరువాడ పండుగ వాతావరణం లో నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్తు, వాసవి క్లబ్ కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు ఉప్పలరాజు పిలుపునిచ్చారు. కుకునూరుపల్లి గ్రామంలో సోమవారము ఇంటింటా కాషాయ జండాల పంపిణీ కార్యక్రమం ఆయన అధ్వర్యంలో నిర్వహించారు. రామచంద్ర తీర్థ ట్రస్ట్ ఆదేశానుసారం జెండాల పంపిణీ కార్యక్రమం చేపట్టి తెలిపారు. విశ్వహిందూ పరిషత్తు, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌ళ్, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కాసం నవీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమురవెల్లి సంతోష్, కాపర్తి రాజు, వొడితల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సడల కర్ణాకర్ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ పోటీలు

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

జగదేవ్‌పూర్, జనవరి 16(ప్రభన్యూస్): జగదేవపూర్ మండల కేంద్రంలోని ప్లే గ్రౌండ్‌లో సంక్రాతి పండగ సందర్భంగా సడాల కర్ణాకర్ 4 వార్డ్ నెంబర్ అధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యతిథిలుగా రాగుల రాజు గ్రామ తెరాస అధ్యక్షులు బుద్ధ నాగరాజు, బుద్ధ చిన్న సత్యం,పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ యువత అన్ని రంగాలలో ముందుడి క్రీడా ల్లో పాల్గొన్నడం వల్ల మానసిక ఉల్లాసం పెంపొందించుకోవచ్చని అన్నారు. గ్రామంలో యువకులు అన్ని రంగాలలో చురుకుగా పాల్గొనడం జరుగుతుందని అదేవిధంగా రాజకీయంలో కూడా జగదేకూరు యువతకీలకపాత్ర పోషిస్తారని తెలియజేశారు పోటీలో గెల పొందినవారికి బహుమతుల ప్రదానం చేశారు. కబడ్డి వాలీబాల్ పోటీలో కబడ్డీ. మొదటి. బహుమతి శివాజీ యూత్ టీమ్ గెలుపొంద గా రెండవ బహుమతి శ్రీకాంత్ టీమ్ గెలుచుకోవడం జరిగిందని వాలీబాల్ మొదటి బహుమతి నాగరాజు టీమ్ గెలుపొందగా రెండవ బహుమతి చిన్న టీమ్ గెలవడం జరిగిందని అన్నారు. గాలిపటం పోటీలలో మొదటి బహుమతి: శంభు చింటూ, రెండో బహుమతి: గుర్రాల వంశీ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ మచ్చ గణేష్,అలీమ్, బాల్ నర్సయ్య, మండల యూత్ ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్, దాచారం బాల్ నర్సయ్య, శివాజీ యూత్ సభ్యులు ,యువకులు, పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **30.01.2024న మ||12.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	వెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	101042517778	మహ్మద్ ఎ అహ్మద్	తండ్రి మహ్మద్ అబ్దుల్ గఫార్	ఇం నెం 7 167, శ్రీవాణి హైస్కూల్ ప్రక్కన, పటాన్‌చెరు మున్సిపాలిటీ, పటాన్‌చెరు, నాగులమ్మగుడ్డ, పటాన్‌చెరు, మెదక్ అంధ్ర 502319	12-09-2023	241926.88
జూబ్లీహిల్స్	101042515739	ఎన్నపురెడ్డి శ్రీనివాస్	తండ్రి ఎన్నపురెడ్డి మల్లయ్య	ఫ్లాట్ నెం. 401, లలితా డిలైట్, బ్లాక్ 1, ఓడిఎఫ్ కాలనీ, రోడ్డు నెం. 4ఎఫ్, ఫ్యూజన్ ఇంటర్నేషనల్ స్కూల్, అమీన్‌పూర్, సంగారెడ్డి, టిఎస్ 502032	16-09-2023	667731.42

వేలం తేది : 30.01.2024న మ||12.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్